నమస్తే తెలంగాణ
జోగులాంబ గద్వాల వనపర్తి
5 | మహబూబ్‌నగర్, శనివారం 18 జనవరి 2025 | JOGULAMBA GADWAL WANAPARTHY

జాతరకు ఏర్పాటు చేసిన స్పెషల్ బస్సు

స్పెషల్ వడ్డన!

ఆర్టీసీ బస్సుల్లో అధిక చార్జీ వసూలు

- సింగోటం జాతర బస్సులపై ప్రయాణికుల ఆగ్రహం
- సంక్రాంతి పండుగైపోయినా.. మారని ఆర్టీసీ తీరు



కొల్లాపూర్, జనవరి 17 : సంక్రాంతి పండుగ సందర్భంగా చార్జీలు అధికంగా వసూలు చేసిన ఆర్టీసీ ఇదే తంతును సింగోటం జాతరకు సైతం కొనసాగిస్తున్నది. కొల్లాపూర్ మండలంలోని సింగోటంలో జరిగే శ్రీ లక్ష్మీ నరసింహ్మ స్వామి జాతర వెళ్లే భక్తులకు, ప్రయాణికుల జేబుకు ఆర్టీసీ చిల్లు పెడుతోంది. జాతరలను సైతం వదలకుండా ఆర్టీసీ స్పెషల్ చార్జీల పేరుతో బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. గతంలో ఆంధ్రా రూట్లలో మాత్రమే ప్రత్యేక చార్జీలు ఉండగా, ప్రస్తుతం కొల్లాపూర్‌లో సైతం పండుగల సందర్భంగా స్పెషల్ చార్జీలు వడ్డిస్తున్నారు. ప్రయాణికులకు మెరుగైన సే వలందిస్తామని గొప్పలు చెప్పే ఆర్టీసీ అధికారులు ఇ లా ముక్కుపిండి డబ్బులు అధికంగా వసూలు చేయడమేమిటని ప్రశ్నిస్తున్నారు. కర్నూల్ నుంచి కొల్లాపూర్ వరకు రూ.170 లు ఉండగా, జాతర సందర్భంగా రూ.100 అధికంగా వసూలు చేస్తూ రూ.270లు తీసుకుంటున్నారు. అలాగే కొల్లాపూర్ నుంచి సింగోటం వరకు రూ.20 ఉండగా, మరో పది అధికంగా వసూలు చేస్తున్నారు. అధికంగా వసూలు చేస్తుండడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించి పురుషులతో రెండింతలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

> **ఇచ్చేది కొసరు.. వసూలుతో ఎసరు..**
>
> కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచేందుకు అమలు కానీ హామీలను ఇచ్చి నేడు వాటిని నెరవేర్చలేక తంటాలు పడుతున్నది. గతంలో ఉన్న సంక్షేమ పథకాలకు కోత పెట్టడంతోపాటు ప్రజల జేబులకు చిల్లు పెడుతోంది. కోసరు ఇచ్చి అసలు వసూలు చేసి ప్రజల సొమ్మును దోచుకుంటున్నది.
>
> – దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు

ఆర్డీఎస్ డీ -18 ప్రధానకాల్వలో నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

రైతులు అధైర్య పడొద్దు

- ఆర్డీఎస్ చివరి ఆయకట్టుకు నీళ్లిస్తాం
- అహర్నిశలు రైతుల సంక్షేమానికి కృషి
- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అయిజ, జనవరి 17 : 'రైతులు అధైర్యపడొద్దు.. ఆర్డీఎస్ చివరి ఆయకట్టు వరకు సాగునీళ్లిస్తాం'.. అని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. యాసంగిలో సాగు చేసిన పంటలకు సాగునీటి సరఫరాకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అలంపూర్ నియోజకవర్గంలోని ఆర్డీఎస్ ఆయకట్టులో 37,500 ఎకరాలకు సాగునీరు విడుదల చేస్తామని, కలెక్టర్ ఐఏబీ సమావేశంలో నిర్ణయించారని, అందుకనుగుణంగా ఇరిగేషన్ అధికారులు నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని ఉప్పల క్యాంప్‌లోని ఆర్డీఎస్ ప్రధాన కార్యాలయంలో ఆర్డీఎస్ డీఈ సచ్చింద్ర నాథ్ సేత్, ఏఈలు రాందాస్, గోవర్ధన్‌రెడ్డి, హేమంత్‌రెడ్డితో నీటి విడుదలకు అనుసరించాల్సిన విధానంపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సహకారంతో ఆర్డీఎస్ రైతాంగానికి సకాలంలో సాగునీటి విడుదలకు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తెలంగాణ ఈఎన్‌సీ అనిల్‌కుమార్, ఏపీ ఈఎన్‌సీ వెంకటేశ్వర్‌రావుతో ఎప్పటికప్పుడు సంప్రదించి జాయింట్ ఇండెంట్‌తోనే ఆర్డీఎస్ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీటి విడుదల సాధ్యమవుతుందని వివరించినట్లు తెలిపారు. దీంతో టీబీ డ్యాం నుంచి జాయింట్ ఇండెంట్ విడులైనట్లు చెప్పారు. ఆర్డీఎస్, తుమ్మిళ్ల ఆయకట్టులో పంటలు ఎండిపోతుండడంతో రైతుల కోరిక మేరకు మంత్రి ఉత్తమ్‌తో పలుమార్లు సమావేశమై చర్చించినట్లు వివరించారు. ఆర్డీఎస్ ఇండెంట్‌ను రెండు విడుతలుగా టీబీ డ్యాం నుంచి విడుదల చేసినప్పటికీ ఆర్డీఎస్ ఆనకట్టకు చేరేలోగా కర్ణాటక రైతులు మోటర్ల ద్వారా తోడేస్తున్న విషయాన్ని ఈఎన్‌సీ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఏపీలోని కర్నూల్ జలమండలి సీఈ కబీర్‌బాషా, ఎస్ఈ బాలచంద్రారెడ్డితో ఎప్పటికప్పుడు సంప్రదించి కేసీ కెనాల్ ఇండెంట్‌ను త్వరగా టీబీ డ్యాం నుంచి విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ఏపీ ఈఎన్‌సీ నుంచి అనుమతి రాగానే కేసీ కెనాల్ ఇండెంట్‌లోని 2.50 టీఎంసీలు ఈనెల 14న టీబీ డ్యాం నుంచి విడుదల చేయడంతో ఆర్డీఎస్‌కు చేరాయన్నారు. ప్రస్తుతం ప్రధాన కాల్వ ద్వారా డీ-25 వరకు నీళ్లు చేరాయని, నేడో.. రేపో తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీఎస్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ప్రధాన కాల్వకు వస్తున్న నీటిని వృథా చేయకుండా చివరి ఆయకట్టు వరకు సాగు చేసిన పంటలకు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాల్వపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, కర్ణాటకలోని రైతులు అక్రమంగా నీటిని వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. ఆర్డీఎస్ ఆయకట్టుకు నీరు చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆర్డీఎస్ రైతుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. సకాలంలో నీటి విడుదలకు కృషి చేసిన వారికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్డీఎస్ డీ-18 వద్ద ప్రధాన కాల్వలో పారుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.

ఆర్డీఎస్ @ 3,291 క్యూసెక్కులు

- ఆనకట్ట ప్రధానకాల్వకు 585 క్యూసెక్కులు విడుదల

అయిజ, జనవరి 17 : కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టకు ఇన్‌ఫ్లో కొనసాగుతున్నది. తుంగభద్ర డ్యాం నుంచి నీటి విడుదల కొనసాగుతుండడంతో ఇన్‌ఫ్లో 3,291 కూసెక్కులు ఆనకట్టకు చేరుతున్నది. శుక్రవారం ఆర్డీఎస్ ప్ ధానకాల్వకు 585 క్యూసెక్కులు విడుదల చేస్తుండగా, ఆర్డీఎస్ స్లూయిస్‌రంద్రాల గుండా దిగువకు 295 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండగా, ఆనకట్టపై 2,411 క్యూసెక్కులు దిగువన ఉన్న సుంకేసుల బ్యారేజీకి చేరుతున్నది. ప్రస్తుతం ఆర్డీఎస్ ఆనకట్టలో 8.5 అడుగుల మేర నీటినిల్వ ఉన్నట్లు ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ప్రధానకాల్వకు వస్తున్న నీటిని డీ-25 వరకు చేరుతున్నట్లు వెల్లడించారు. సుంకేసుల బ్యారేజీలో ప్రస్తుతం ఎఫ్ఆర్ఎల్ 291అడుగులు ఉందని, 291.5 అడుగులకు చేరగానే తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం ప్రాంభించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతులు నీటిని వృథా చేయకుండా పంటలకు వినియోగించాలని ఆయన సూచించారు.

టీబీ డ్యాం నీటి నిల్వ..

కర్ణాటకలోని తుంగభద్ర డ్యాంలో ప్రస్తుత నీటి నిల్వ 67.200 టీఎంసీలు ఉన్నది. అవుట్‌ఫ్లో 12,005 క్యూసెక్కులు నమోదుకాగా 105.788 టీఎంసీల గరిష్ఠ సామర్థ్యం కలిగిన డ్యాంలో ప్రస్తుతం 67.200 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. 1633 అడుగుల పూర్తిస్థాయి నీటి మట్టానికి గానూ ప్రస్తుతం 1622.03 అడుగులు ఉన్నట్లు టీబీ బోర్డు సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.

'డెకత్' యాప్ ఆన్‌లైన్ మోసం

- అత్యాశకుపోయి డబ్బులు పెట్టిన వైనం
- అచ్చంపేట ప్రాంతంలో రూ.కోటికిపైగా పెట్టుబడులు
- యాప్ పనిచేయక ఆందోళన

డబ్బులు చూపిస్తున్న వ్యాలెట్

అచ్చంపేట, జనవరి 17 : రోజురోజుకు ఆన్‌లైన్‌లో అనేక మోసాలు జరుగుతున్నా ప్రజలు ఇంకా మేల్కోనడం లేదు. సులభంగా డబ్బులు వస్తాయనే అత్యాశతో ఎవరోచెప్పిన దానికి నమ్మి ఆన్‌లైన్ యాప్‌లో డబ్బులు పెట్టి మోసపోతున్నారు. అమాయకుల నుంచి పెట్టుబడి పెట్టించిన తన్విత గ్రూప్ చేసిన భారీ మోసం మరువక ముందే.. డెకత్లాన్ యాప్ పేరుతో మరో భారీ మో సం బయటపడింది. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని నమ్మించి అమాయక ప్రజల నుంచి ఆన్‌లైన్‌లో డబ్బులు పెట్టించారు. రూ.650 నుంచి రూ.లక్షా 50వేల వరకు ఈ యాప్‌లో గత నాలుగు నెలలుగా డబ్బులు పెట్టించారు. అచ్చంపేట, పదర, అమ్రాబాద్, బల్మూర్, ఉప్పునుంతల, కల్వకుర్తి పట్టణాలు, గ్రామాల్లో ప్రజలు నమ్మి యాప్‌లో డబ్బులు పెట్టారు. ఇందులో ఉద్యోగులు, వ్యాపారస్తులు, విద్యావంతులు, పోలీసులు, రైతు లు, అమాయక ప్రజలు కూడా డబ్బులు పెట్టి మోసపోయినట్లు గ్రహించారు. అయితే బయటచెప్పడానికి ఎవరూ ముందుకురావడం లేదు. బయటపడితే ఎ క్కడ తమపేరు బయటకు వ స్తుందోనని చెప్పడం లేదు. అ చ్చంపేట ప్రాంతంలోనే దాదాపు రూ. కోటికిపైగా పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది. యాప్ లో రూ.50వేలు పెట్టుబడి పెడితే రోజుకు రూ.3వేలు చొప్పున 30రోజుల పాటు, రూ.లక్ష పెట్టుబడి పెడితే రోజకు రూ.5వేల చొప్పున 30రోజులు ఈ విధం గా ఎంత పెట్టుబడి పెడితే అంత రోజువారీగా ఇచ్చేవిధంగా రూ.1.50 లక్షల వర కు పెట్టారు. నియోజకవర్గానికి చెందిన ఒకరైతు ప త్తి అమ్మగా వచ్చిన డబ్బులలో వారం కింద రూ.లక్షా 50వేలు పెట్టినట్లు తెలిసింది. కొందరికి ప్రతి రోజూ డబ్బులు వస్తుండడంతో నమ్మిన మరి కొందరు పెద్దఎత్తున డిపాజిట్ పెట్టారు. లక్ష డిపాజిట్ చేస్తే నెలరోజుల్లో రూ.60వేలు అదనంగా వస్తున్నాయనే నమ్మి డిపాజిట్ చేశారు. ప్రజల్లో నమ్మకం కల్గించి పె ద్దమొత్తంలో డబ్బులు డిపాజిట్ చేసిన తర్వాత యాప్ ను తొలగించారు. మొదట్లో నమ్మించేందుకు కొన్ని రోజు లు డబ్బులు ఇచ్చినట్లు న మ్మించారు. తీరా పెద్దమొత్తంలో డబ్బులు డిపాజిట్ చేసిన తర్వాత డెకత్‌యాప్ ఓపెన్ కావడం లేదు. దీంతో యాప్‌లో డిపాజిట్ పెట్టి మోసపోయానని తెలియడం తో బాధితులు ఆందోళన చెందుతున్నారు. డెకత్‌యా ప్ టెక్నికల్ ప్రాబ్లం వల్ల ఓపెన్‌కావడం లేదు దానిస్థానం లో మరోయాప్ వచ్చింది. ఆ యాప్ డౌన్‌లోడ్ చేసుకునేందుకు రూ.వెయ్యి చెల్లించాలని చెబితే బాధితులు పెట్టిన డబ్బులు అయిన వస్తాయనే నమ్మి ఆ యాప్ కోసం రూ. వెయ్యి చెల్లించి మరోసారి మోసపోయారు. ఈ విధంగా ఆన్‌లైన్ మోసాలు కండ్లముందే జరుగుతున్నాయి. మోసపోయే వాళ్లు ఉన్నంతకాలం మోసం చేసేవాళ్లు పుట్టుకొస్తూనే ఉంటారనే నానుడి నిజం చేస్తున్నారు.

160 కేజీల ఇసుక సంచి ఎత్తి ప్రథమ బహుమతి పొందిన పరశురాం నాయక్

గుబ్బలగుండు పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచిన శివ

దొబ్బుడుగుండు పోటీల్లో ప్రథమస్థానం పొందిన లాల్

అలరించిన వస్తాదుల విన్యాసాలు

ఇటిక్యాల, జనవరి 17 : మండలంలోని వావిలాలలో శివాంజనేయస్వామి జాతర సందర్భంగా పలు రకాల పోటీలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం నిర్వహించిన వ్యగ్తిగత బల ప్రదర్శనలో భాగంగా ఇసుక సంచులను ఎత్తుట, గుబ్బలగుండు, దొబ్బుడుగుండు, సందెరాయి పోటీలను నిర్వహించారు. 160 కేజీల ఇసుక సంచి ఎత్తే పోటీలో దేవదుర్గకు చెందిన పరశురామ్‌నాయక్ ప్రథమ బహుమతి రూ.5వేలు, ఎరిగెర గ్రామానికి చెందిన శంకరప్ప ద్వితీయ బహుమతి రూ.4వేలు గెలుచుకొన్నారు. అలాగే గుబ్బలగుండు ఎత్తుడు పోటీల్లో సోమలగూడూరు శివ ప్రథమస్థానంలో నిలిచి రూ.5వేలు, అదే గ్రామానికి చెందిన గజ్జన్న ద్వితీయ బహుమతి రూ.4వేలు, తాండ్రపాడు శ్రీనివాసులు తృతీయ బహుమతి రూ.3వేలను గెలుచుకొన్నారు. అలాగే 120 కిలోల సందెరాయి ఎత్తుడు పోటీల్లో మలమద్ది గ్రామానికి చెందిన నిజాం ప్రథమస్థానంలో నిలిచి రూ.6వేలు, బల్గెరకు చెందిన హన్మంతు ద్వితీయ బహుమతి రూ.4వేలు, మేడికొండ రాజు తృతీయ బహుమతి రూ.3వేలు, గుంజపల్లె గ్రామానికి చెందిన ఆంజనేయులు నాలుగో బహుమతి రూ.2వేలను గెలుచుకొన్నారు. అలాగే దొబ్బుడు గుండు ఎత్తుడు పోటీల్లో వెంకటాపురం స్టేజీకి చెందిన లాల్ ప్రథమస్థానం, అఫ్జల్ ద్వితీయ బహుమతి అందుకున్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీజీపీ జితేందర్

పాలమూరు పోలీసులు పనితీరు భేష్..

- పోలీస్‌స్టేషన్లను ఆధునీకరిస్తాం
- మాదకద్రవ్యాలు, సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు
- డీజీపీ జితేందర్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 17 : ప్రజలకు పోలీసులు మరింత మెరుగైన సేవలు అందించి జవాబుదారీగా ఉండాలని డీజీపీ జితేందర్ సూచించారు. ఉమ్మడి పాలమూరులోని మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల నేరాల నియంత్రణపై డీజీపీ శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయా జిల్లాల ఎస్పీలు, ఐజీ, డీఐజీ, పోలీసు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ నివారణాత్మక పోలీసింగ్‌పై దృష్టి సారించాలన్నారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల అధికారులతో డిటేయిల్డ్ రివ్యూ చేస్తూ.. అన్ని రకాల నేరాలపై మర్డర్, ఐటీ, రాబరీ, ప్రమాదాల నివారణలో మహబూబ్‌నగర్, పేట జిల్లాల ఎస్పీలు, స్టాప్ డూయింగ్ వెల్ అంటూ కితాబు ఇచ్చారు. నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, రక్షణ చర్యలపై పలు సూచనలు చేశారు. రౌడీలు, అసాంఘిక శక్తులపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని సూచించారు. మహిళలపై, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల రవాణాను ఏ మాత్రం సహించబోమని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అన్ని వర్గాలతో రోడ్డు భద్రతా సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రధాన నేరాల విశ్లేషణ నివేదికను అందజేసి ఆయా నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అంతకు ముందు జిల్లాల వారీగా నేరాలు, నియంత్రణకు చేపడుతున్న చర్యలపై సమీక్షించారు. కొత్త పోలీసు స్టేషన్ల ఏర్పాటు కంటే ఉన్నవాటిని మరింత ఆధునీకరించి మెరుగైన సేవలు అందించేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. వీటిపై త్వరలో హైదరాబాద్‌లో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ చేరుకున్న రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్‌ను కలెక్టర్ విజయేందిరబోయి పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమాల్లో మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ, డీఐజీ చౌహాన్, ఎస్పీ జానకి, అడిషనల్ ఎస్పీ రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన పోలీసులకు ప్రశంసలు

ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డీజీపీ

మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులకు డీజీపీ ప్రశంసాపత్రాలను అందించారు. అంతకుముందు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నేరాల నియంత్రణ, కేసుల చేధనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మహబూబ్‌నగర్ ఎస్పీ సీసీ కె. రాంరెడ్డి, పీసీ పి.బాలచంద్రుడు (బాలానగర్ పీఎస్ సివిల్), ఏఆర్‌పీసీ డీఏఆర్ కె.రాధాకృష్ణ, మహిళా పోలీస్‌స్టేషన్ పీసీ రఘు, ట్రాఫిక్ హెడ్‌కానిస్టేబుల్ ఎం.అబ్దుల్‌గఫార్, సీసీ కుంట హెచ్‌జీవో బి.మల్లికార్జున్, నారాయణపేట జిల్లా పరిధిలోని ఎస్ఐపీ నారాయణపేట టౌన్ పీఎస్ వెంకటేశ్వర్లు, నర్వ పోలీస్‌స్టేషన్ పీసీ ఎస్.రవీంద్రనాథ్, ఏఆర్‌పీసీ పి.నాగరాజు అందించిన సేవలకు ప్రశంసిస్తూ జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ, జోగుళాంబజోన్-7 డీఐజీ ఎల్ఎస్.చౌహాన్, మహబూబ్‌నగర్ ఎస్పీ డి.జానకి, నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

అందుబాటులోకి 'అభయప్రద' సేవలు

- ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం
- నేడు ఉచిత గుండె, కంటి వైద్య శిబిరం

మహబూబ్‌నగర్ , జనవరి 17 : 24 గంటలు అత్యవసర వైద్య సేవలందించే అభయప్రద సూపర్ స్పెషాలిటీ దవాఖాన మహబూబ్‌నగర్‌లో అందరికీ అందుబాటులోకి వచ్చిందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ప్రముఖ గుండె సంబంధిత వైద్య నిపుణులు విజయ్‌నారాయణ అన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో క్రిటికల్ కేర్ వసతులు అందుబాటులో ఉన్నాయన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రాజేంద్రనగర్‌లో అభయప్రద సూపర్ స్పెషాలిటీ దవాఖానను డాక్టర్లు విజయ్‌నారాయణ, భారతితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు అత్యవసర వైద్యసేవలకు హైదరాబాద్, ఇతర నగరాలకు వెళ్లకుండా అభయప్రద రూపంలో మనకు స్థానికంగా అందుబాటులో ఉందన్నారు. అనంతరం విజయ్‌నారాయణ మాట్లాడుతూ 13 ఏండ్ల నుంచి జిల్లాలో గుండె సంబంధిత వ్యాధులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. కరోనరి యాంజియోగ్రాం, స్టంటింగ్‌కు ఆధునిక క్యాథ్‌ల్యాబ్ సదుపాయం ఉందన్నారు. అత్యాధునిక వసతులతో కూడిన 50 పడకల సామర్థ్యం కలిన వైద్యశాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. దవాఖాన ప్రారంభం సందర్భంగా శనివారం గుండె సంబంధిత, కంటి సమస్యలపై ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రామ్మోహన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, డాక్టర్లు వెంకట్రామిరెడ్డి, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

దవాఖానను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు, జేఏసీ నాయకులు

కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు

రేవంత్.. రుణమాఫీ చేయకుంటే దిగిపో..

- అన్నదాతల జీవితాలతో చెలగాటమెందుకు..?
- రైతులు తిరగబడేలోపే హామీలన్నీ నెరవేర్చు
- కల్వకుర్తి ర్యాలీలో రైతుల డిమాండ్

కల్వకుర్తి, జనవరి 17 : ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయి.. లేని పక్షంలో రైతులకు క్షమాపణలు చెప్పి ముఖ్యమంత్రి పదవి నుంచి రేవంత్ దిగిపో.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రైతులు ర్యాలీ నిర్వహించారు. రుణమాఫీ చేయకుండా.. రైతు భరోసా ఇవ్వకుండా రైతుల జీవితాలతో చెటగాటమాడుతున్నావని రైతులు మండిపడ్డారు. రైతులు తిరగబడేలోపే ఇచ్చిన హామీలు అమలు చేయ్.. లేకుంటే నీకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రుణమాఫీ సాధన సమితి కార్యచరణలో భాగంగా శుక్రవారం రుణమాఫీకి నోచుకోని రైతులు జేఏసీ చైర్మన్ రాంచంద్రారెడ్డి అధ్యక్షతన కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో సమావేశమయ్యారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా మార్కెట్ యార్డు నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. దాదాపు కిలోమీటర్‌కు పైగా నిర్వహించిన ర్యాలీలో రైతులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నమ్మించి రైతులను మోసం చేసిన పార్టీ ప్రపంచంలో ఏదైనా ఉం దంటే అది కాంగ్రెస్ పార్టీయేనని దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు రైతులను పువ్వుల్లో పెట్టి చూసుకుంటామని చెప్పి, రుణమాఫీ రూ.2లక్షలు చేస్తామని, రైతులకు ఎకరాకు రూ.15వేలు ఇస్తామని డిక్లరేషన్లు ఇచ్చారని, తీరా అధికారంలోకి వచ్చాక రైతుల నోట్లో మట్టి కొట్టారని మండిపడ్డారు.

రుణమాఫీతోపాటు రైతు భరోసా ఇవ్వాలి..

రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయడంతోపాటు వానకాలం, యాసంగి పంటలకు రైతు భరోసా ఇవ్వాలని రుణమాఫీ సాధన సమితి జేఏసీ చైర్మన్ రాంచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికీ రుణమాఫీ 50శాతం మంది రైతులకు ఇవ్వలేదని, గత నెలలో నాలుగో విడుత రుణమాఫీ జాబితా విడుదల చేశారని అందులో కేవలం 10 శాతం రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయలేదని దుయ్యబట్టారు. రుణమాఫీ వస్తుందనే నమ్మకంతో చాలామంది రైతులు రుణఖాతాలను రెన్యూవల్ చేసుకోలేదని, ఇప్పుడు అసలు, మిత్తి తడిసి మోపెడైందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేల తలోమాట మాట్లాడుతూ రైతుల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుభరోసా వానకాలం, యాసంగి కలిపి ఇవ్వాలన్నారు. పాలిచ్చే బర్రెను వదిలేసి తన్నే దున్నపోతును తెచ్చుకున్నట్లు రైతుల పరిస్థితి తయారైందని వాపోయారు. పోసిన పాలకు కూడా బిల్లులు ఇవ్వకుండా వేధిస్తున్నారని, పాడిని నమ్ముకుని బతుకులీడిస్తున్న రైతుల పరిస్థితి ఏం కావాలని ప్రశ్నించారు.

పాలమూరు చౌరస్తాలో ఉత్కంఠ..

పాలమూరు చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభిస్తున్న సమయంలోనే రైతుల ర్యాలీ అక్కడకు చేరుకున్నది. ఎమ్మెల్యేను చూసిన రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెట్టించిన ఉత్సాహంతో నినాదాలు చేశారు. రైతు మోసకారి ప్రభుత్వం నశించాలి.. అంటూ నినాదాలు చేయడంలో కాస్తంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కార్యక్రమం ముగించుకొని ఎమ్మెల్యే వెళ్లిపోగా.. రైతుల ర్యాలీ ఆర్డీవో కార్యాలయం వైపు సాగింది.

కార్యక్రమంలో రైతు జేఏసీ నాయకులు కృష్ణారెడ్డి, పెద్దయ్యయాదవ్, జంగయ్య, తిరుపతిరెడ్డి, యాదగిరిరెడ్డి, రాంరెడ్డి, కిశోర్, లింగం, అల్వాల్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డితోపాటు కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌కు చెందిన రైతులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా : ఒకరు మృతి

మక్తల్, జనవరి 17 : పరిమితికి మించిన ప్రయాణం ఒకరి ప్రాణాలను బలితీసుకోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడిన ఘటన మక్తల్ మండలం మాద్వార్ స్టేజీ సమీపంలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. మక్తల్ మండలం లింగంపల్లికి చెందిన దస్తగిరి ఆటోలో మక్తల్‌కు చెందిన 17 మంది ప్రయాణికులతో లింగంపల్లికి వెళ్తుండగా, మాద్వార్ స్టేజీ సమీపంలోని కల్వర్టు వద్ద ఆటో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో శారద, సంధ్య, మహదేవమ్మ, నర్సమ్మ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ సంధ్య మృతిచెందింది. మిగిలిన ముగ్గురు చికిత్స పొందుతున్నారు. పరిమితికి మించ